# స్వస్థతా పరిచర్య - ఆరాధన క్రమము

## ఆదివారము , 10 ఫిబ్రవరి 2019

## అంశము: నన్ను ముట్టినది ఎవరు? లూకా: 8: 44-46

**1. ఆరాధనకై పిలుపు:**

*మనకు విడుదలను స్వస్థతను నూతన జీవమును ఇస్తున్న దేవుని ఆరాధించుదము.*

అలసి పోయినను దేవుని యందు నిరీక్షణ గలవారాలారా,దేవుని యందే వాడబారని ప్రేమ మరియు నిత్య విమోచనగలదని ఎరిగి ఆరాధించుదము రండి.

**ఓ ప్రభువా, మా దేవా, మాకు కేడెమును సహాయమును నీవేయని నమ్ముచున్నాము.**

శ్రమలలో, వేదనలలో యున్న వారలారా ఆరాధించుదమురండి.

**ఓప్రభువా, మాదేవా,సహాయము కొఱకు మేము వేడుకొనగా, మమ్మును స్వస్థపరచినందుకు వందనములు.**

మనలను క్షమించి, స్వస్థపరిచిన దేవుని ఆరాధించుదము రండి.

**ఓ దేవా, నిన్ను వేడు వారిని, విస్తారమైన ప్రేమతో క్షమించుచున్న ప్రభువా, నీ మంచితనమును బట్టియు, నీవు మాకు కలిగించిన ఆనందకరమైన ఉపశమనమును బట్టియు, నిన్ను పూజించి, ఘనపరచి మా స్తుతి స్తోత్రములను  నీకు అర్పించుచున్నాము తండ్రీ! ఆమేన్**

**2. స్వాగతము :**

**3. ప్రారంభ ప్రార్థన / నేటి దినమునకై విశేష ప్రార్థన:**

కనికరము గల తండ్రీ, అన్ని స్వస్థతలకు మూలమైయున్న దేవా,నీ విశ్వాస్యతను తలపోయుచూ, నీ యొద్దకు వచ్చుచున్నాము. నీ సన్నిధిని, నీ ముఖదర్శనమును మేము వెదికినప్పుడెల్లయు,నీవు మమ్మును తాకి స్వస్థపరచియున్నావు. సంక్లిష్ఠ పరిస్థితులలో నీ తాకిడిని గ్రహించి, నీ యందు విశ్వసించుటయందు సహాయపడుము.  మా హృదయ అంతరంగములు నీ పిలుపుకు స్పందించునటుల నీవు కోరుచున్నందుకు వందనములు. నీ సన్నిధిని చేరిన మేము నీకు లోకముపట్ల యున్న దృక్పధమునకు  సరి అయిన రీతిగా వినియోగపడలేకపోతిమని మరియు అడ్డుబండలుగా నిలిచితిమని ఒప్పుకొనుచున్నాము. భూతలము పై నీ యొక్క రాజ్యమును వెదుకునట్లు మమ్మును ప్రేరేపించి, పురిగొలుపుము. నీ యొక్క రక్షణానందమును, నిరీక్షణను అలవరచుకొనునట్లు సహాయము చేసి, నిత్యము ప్రవహించు నీ స్వస్థతా నిరీక్షణల స్రవంతి లో

మా జీవితములను బలపరచుము. మేము ఆరాధించునపుడు ఆలకిస్తూ, మేమును నీ మాటలను ఆలకించుటలో సహాయము చేయుము తండ్రీ. ఆమేన్

**4. ప్రారంభ కీర్తన:**

**5. అపొస్తలుల విశ్వాస ప్రమాణము/నైసియా విశ్వాస ప్రమాణము / కృతజ్ఞతాస్తుతి / పాపపు ఒప్పుకోలు / క్షమా ప్రకటన ( సామాన్య ఆరాధనక్రమము ననుసరించి)**

**6. బైబిలు పఠనములు :**

మొదటి పాఠము : యెషయా. 6:1-8

రెండవ పాఠము : అపో. కార్య . 3: 1-10

మూడవ పాఠము : లూకా 8: 43-48

**7. స్వస్థతా పరిచర్య పరిచయము:**

యేసుక్రీస్తు యొక్క స్వస్థతా పరిచర్య ఆయన జీవితము,క్రియాశీలము మరియు ఆయన దయాకనికరము లపై నిర్మితమైనది. ఈ భువియందు జీవించిన కాలమందు, ఆయన ఇచ్చిన పిలుపు మేరకు, బోధించుట యందును, ఉపదేశించుటయందును, స్వస్థపరచుటయందును ప్రారంభించబడిన పరిచర్య ఇంకనూ కొనసాగుతూ మన ముందు ఉంచబడియున్నది. ఆదినుండియు నేటి వరకు, ప్రతి విధమైన స్వస్థతలకు, మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తే మూలాధారమైయున్నాడు. 'స్వస్థత ' అనునది వైవిధ్యమైనది అనగా ఆత్మీయ,మానసిక, భౌతిక,సామాజిక మరియు బావావేశములు అను అంశములను కలుపుకొనునది. భారత దేశములో ప్రాథమికంగా 1905 లో " మెడికల్ మిషెనరీ అసోషియేషన్ ఆఫ్ ఇండియా " అను మిషెనరీల సమూహము చే ' స్వస్థతా పరిచర్య' అంకురించబడినది. ఆ తరువాత 1926 లో దాని పేరు " క్రిస్టియన్ మెడికల్ అసోషియేషన్ "గా మార్చియున్నారు. నేడు CMAI అధ్వర్యంలో 300 క్రైస్తవ వైద్య శాలలు నిర్వహించబడుతున్నాయి. వీటిలో రెండు ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలలు లూధియానా మరియు వెల్లూరు నందు కలవు.

CMAI దాదాపు 10,000 మంది సమర్పణా పూరితులైన క్రైస్తవ ఆరోగ్య కార్యకర్తలను కలుపుకొని స్వస్థతా పరిచర్యను కొనసాగిస్తున్నది. అది నానాటికి ఫలోపేతమై మన దేశమందలి వివిధ రకములైన అనారోగ్య అక్కరలలో స్వస్థతలను చేకూర్చుతూ చేయూతను అందిస్తున్నది.

HIV/AIDS, కుష్ఠు, క్షయ మరియు మలేరియా అను పెక్కు రోగములకు సంభందించిన మార్గదర్శిక పరిశోధనలను CMAI సభ్యులు జరిపారు.

CMAIయొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏదనగా మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు ఆదేశాను సారముగా

భారతదేశ క్రైస్తవ సంఘములకు సేవ సేస్తూ, సంఘము యొక్క స్వస్థతాపరిచర్యలను కొనసాగిస్తూ నైతిక విలువలతో కూడిన ఆరోగ్య సమాజములను నిర్మించుటయే.

**8. ప్రసంగ సంక్షిప్త స్వరూపము: అంశము - నన్ను ముట్టినది ఎవరు?**

**పరిచయము :-** యేసును ముట్టుకొంటున్న సమూహము కంటే విభిన్నముగా ఎవరో ఆయనను ముట్టుట విశేషము. అది విశ్వాసముతో, దృఢ నిశ్చయతతో కూడిన శక్తివంతమైన తాకిడి. ఆ స్త్రీ యొక్క విశ్వాసము ఆమె స్వస్థతకు 'ప్రభావము 'ను చేకూర్చినది.

**పాత నిబంధన :-**

పాతనిబంధనలో, ప్రవక్తయైన యెషయా, దేవుని మాటకు విధేయతతో స్పందించి, యూదా రాజ్యమందు తిరుగుబాటు ప్రజల మధ్యకు దేవుని చేత ఏర్పరచబడి, పంపబడిన సందేశకుడు గా యున్నాడు. పవిత్రీకరణకు సూచనగా దేవుడు సెరాపులలో ఒకనిని పంపి బలిపీఠము నుండి కారుతో తీసిన నిప్పుతో యెషయాపెదవులకు తాకించెను. ఈ శక్తివంతమైన తాకిడి యెషయాను ప్రతివిధమైన అపవిత్రత నుండి విడిపించి, పవిత్రపరచి దేవుని యొక్క ప్రతినిధినిగా చేసింది.

**క్రొత్త నిబంధన :-**

తీవ్రమైన రక్తస్రావ రోగముతో పండ్రెండు ఏండ్ల నుండి బాదపడుతున్న స్త్రీ యొక్క దౌర్భాగ్య దుస్థితి. దారవాహక రక్తస్రావము వల్ల,తీవ్ర రక్తహీనత ఏర్పడిన ఆ స్త్రీ శక్తిహీనురాలుగా మిగిలిపోయింది.వైద్యులను సంప్రతించుటలోను, ఔషధములు వాడుటయందును తన ఆర్థిక వనరులన్నియు హరించుకు పోయిన దయనీయ స్థితిలో ఆమె యున్నది.

లేవి ధర్మశాస్త్ర ప్రకారము ఆమె అపవిత్రురాలు కనుక ఆలయ అర్చనలో పాల్గొనకుండ, సామాజికంగా బహిష్కరణ పొంది, పాళెమునకు వెలుపట చేర్చబడియుంది. ఒక స్త్రీ యూదుల మతబోధకుని తాకుట, అందులోను అపవిత్రురాలైన స్త్రీ తాకుట ధర్మ విరుద్ధముగా భావించబడుతుంది.
గనుక ఆ స్త్రీ యేసు వెనుక వైపు నుండి పిరికితనముతో వంగిన స్థితిలో వెడుతూ, ఆయన వస్త్రపు చెంగుకొనను ముట్టగలిగినది.

ఇది ఒక స్త్రీ తాకిడి, స్త్రీ విశ్వాసము ఆ స్త్రీని స్వస్థపరచినది. యేసులో ఉన్న ప్రభావము బయలు వెడలి ఆమెకు స్వస్థతను, విడుదలను అనుగ్రహించినది.

మరో విధంగా తలంచితే ఆ వ్యక్తి యొక్క అపవిత్రత అంతటిని తనపై వేసుకొని, యేసు తన్ను తాను అపవిత్రునిగా అగుపడెను. ఆయన మన కొరకై సిలువలో నీచమైన, అవమానకరమైన మరణము పొందినప్పుడు, మన పాపములను, రోగములను, శాపమంతటిని పొంది గాయపరచబడిన వాడై

వ్రేలాడబడెను. ఇది మనం ద్వితి : 21:22,23 లో మ్రానుపై వ్రేలాడదీయబడిన వాడు శాపగ్రస్థుడు అని వ్రాయబడిన భాగంలో చదువగలము.

కాని వస్త్రపు చెంగను తాకిన వెంటనే, ఆస్త్రీ స్వస్థత పొందియుండగా, యేసు ఎందుకు నిలిచాడు? ఆమె తన పరిచర్యకు " ఒక ఆటంకము" కాదని తనకు ఆమె "అల్పమైన వ్యక్తి" కాదని తెలియజేయుటకు, ఆమె నీచస్తితిగతి నుండి ఆమె ఎంత గొప్ప విడుదల పొందినదో, సమాజ గుర్తింపు లోనికి తెచ్చుటకే యేసు అక్కడ నిలిచాడు. ఆమె ఎంత గొప్ప ఆవశ్యకత కలిగినచో, ఆమెకు ఎరుకపరిచాడు. తనను, ఒకానొకరు 'కుమార్తె' లేదా 'కుమారీ' అని పిలుచుట, తన విశ్వాసమును బలపరచుట, మరియు తనను నిజమైన సమాధానముతో ఇంటికి పంపుట ఆమెకు అవసరమైయున్నది. (లూకా 8: 48 ) కనికరము గల వాక్కులతో, యేసు ఆమె స్వస్థత యొక్క లోతైన అర్థమును విపులముగా విశదీకరించెను.

**ముగింపు:-**

దేవుని యొక్క స్వస్థతా పరిచర్యలో పాలుపంచుకుంటున్న మనం, మొదటిగా గొప్పవైద్యుని చెంతకు చేరి, ఆయన వస్త్రపు చెంగును ముట్టుకొని, ఆయన నుండి శక్తిని పొందవలసియున్నది. చెప్పుకోలేని వేదనతో, నొప్పితో, పరితాపముతో, మనలను కలుసుకుంటున్న ప్రజలకు మనం ఎలా స్పందించుచున్నాము? అంటు వ్యాధులు సోకే గాయములతో, చర్మ సంభందిత వ్యాధులతో, HIV/AIDS మొదలగు వాటితో అంటరానివారుగా వెలివేయబడిన వారిపట్ల మన ప్రతిస్పందన ఎలా వుంది?

ఇటువంటి వారిని విసర్జించి, తొలగి వెళ్ళిపోవడము, ఇతరుల యొద్దకు తోలివేయడము చాలా సులభమే కాని యేసులో ఉదాహరణ ఏమనగా ఆయనను అనుకరిస్తూ, సమాజములో వెలివేయబడిన, అణగారిన, విసరివేత కు గురియైన వారిని చేరి, కనికరము చూపించుటయే. మన సంఘములు, ఆసుపత్రులు అలా అవసరతలో ఉన్నవారిని స్వాగతించి,ఆదరించుచున్నవా? యేసు ఇలా చెప్పాడు -"రోగులకే గాని ఆరోగ్య ముగలవారికి వైద్యుడక్కరలేదుగదా " (మత్తయి 9:12)మనము మనపొరుగువారికి మంచి సమరయులుగా యున్నామా ?
స్వస్థత అవసరత ఉన్న వారి యెడల కనికరము గలవారిగా వ్యవహరించుచున్నామా?

**ప్రార్థన :**

**9. విజ్ఞాపణ ప్రార్థనలు :**

**నాయకుడు :** ప్రియప్రభువువైన దేవా, నీ యొక్క స్వస్థత తాకిడి కొఱకై నీ యొద్దకు వచ్చువున్నాము. నీ యందు అన్ని సాధ్యమే. ప్రభువా మా హృదయములను నీ యందు ఉంచుకొని మా ప్రాణాత్మ శరీరములను ఉజ్జీవింపచేయుము. తప్పిపోయిన గొర్రెలవలె నీ కృపను వెదకుచూ నీయొద్దకు

వచ్చుచున్నాము. దేవా, మా జీవిత ప్రయాణమందు నీవు మాకొరకై ఏర్పరచిన త్రోవయందు విశ్వాసముతో ముందుకు సాగుటకు బలమును ప్రసాదించుమని నిన్ను వేడుకొనుచున్నాము.

**అందరు:** ప్రభువా నీ కృపలో మా ప్రార్థన ఆలకించుము

**నాయకుడు :** తాను పొందిన దెబ్బల చేత మాకు స్వస్థత కలుగజేయుటకై, నీ కుమారుని మా మధ్య నివసించునట్లును , శ్రమ పొందునట్లును,మరణించునట్లును పంపియున్నావు. యేసు ప్రభువా నీవు భూమిపై జీవించినప్పుడు,రోగులను స్వస్థపరచి, పేదల యెడల అక్కరను,కనికరమును చూపియున్నావు. గృహ అక్కర దాతలుగా యుండి, వృద్ధాశ్రమాలలో,ఆసుపత్రులలో వృత్తి చేస్తూ స్వస్థతలకొరకై ప్రయాస పడువారికొరకై ప్రత్యేకముగా ప్రార్థించుచున్నాము. ప్రేమామయుడైన దేవా, ధైర్యముగా పనిచేయుటకును, ప్రియముగా సంభాషించుటకును, అత్యున్నత సేవలందించుటకును వారికి భోదించుము. వారు నీవు తమ కిచ్చిన తలాంతులు, వరములన్నిటి యందు, మంచి గృహ నిర్వాహకులుగా యుండి,బలహీనులైన వారి ఆత్మలనుబలపరచి లేవనెత్తునట్లు చేయుమని నిన్ను వేడుకొనుచున్నాము.

**అందరు : ప్రభువా నీ కృపలో మా ప్రార్థన ఆలకించుము.**

**నాయకుడు :** దేవా, రోగుల కొరకు, బలహీనులైన వారి కొరకు, ఆందోళనతో యున్న వారి కొరకు ప్రత్యేకముగా ప్రార్థించుచున్నాము. కేవలము నీ స్వస్థతా స్పర్శ కోసమే నిరీక్షణతో వేచియున్న అనారోగ పీడితులైన చిన్నపిల్లలకొరకు ప్రత్యేకముగా ప్రార్థించుచున్నాము.అటువంటివారు నీ సన్నిధిని అనుభవించునట్లును, నీశక్తిని గ్రహించునట్లును,నీ ప్రేమను తెలిసికొనునట్లును, నీ వెలుగుతో సత్యముతో వారి జీవితములు నింపబడునట్లును, వారు నీవిచ్చు సంపూర్ణ ఆరోగ్యమును సమృద్ధిగా పొందునట్లు దయ చేయుము. రోగుల యొక్క ప్రియమైన బంధువుల కొరకు మిత్రుల కొరకు ప్రార్థించుచున్నాము. వారు ఆ రోగులను అక్కరగా చూచుకొనుచుండగా, వారు ఎదుర్కొనుచున్న నిస్సహాయ స్థితులలో నీవే వారికి బలమును, నిరీక్షణాధారమై యుండుమని నిన్ను వేడుకొనుచున్నాము.

**అందరు: ప్రభువా నీ కృపలో మా ప్రార్థన ఆలకించుము.**

**నాయకుడు :** సర్వశక్తిగల దేవా, ఆందోళనతో, వేదనతో, వ్యాధులతో బాధపడుచున్నవారికి, నీ కుమారుడైన యేసుక్రీస్తు యొక్క ప్రేమను దేశవ్యాప్తముగా చూపిస్తూ ముందుకు సాగుచున్న CMAI సంస్థలకొరకును, అందలి సభ్యులందరి కొరకును ప్రార్థించుచున్నాము. ఓ దేవా, క్రీస్తు అడుగుజాడలలో మేము నడుస్తూ, దేశములోని అభాగ్యులకు, అణగారిన సమాజములకు సేవచేయుచుండగా,మాపై నిత్యము నీ ముఖకాంతి ప్రకాశించునట్లు ప్రార్థించుచున్నాము.దేవా, మా విశ్వాసమందు బలపరచబడి, నీ ప్రభావము నుండి శక్తిని పొందిన వారమై, ప్రజలకు సేవను కొనసాగించుటకై సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాను.

**అందరు: ప్రభువా నీ కృపలో మా ప్రార్థన ఆలకించుము.**

నాయకుడు:-ప్రభువా,భారతీయ క్రైస్తవ సంఘములకు ఆరోగ్య బాహువుగా ఉండి ప్రజలకు వాస్తవముగా సేవలందిస్తున్న CMAI కొరకు ప్రార్థించుచున్నాము.పేదలకు,దివ్యాంగులకు, నిర్లక్ష్యమునకు గురి అయిన ప్రజలకు అవిశ్రాంతముగా సేవలను అందించుచున్న పెక్కు చర్చి మెడికల్ మిషన్స్‌ను , డాక్టర్లు, నర్సులు,ఆరోగ్య కార్యకర్తలు, చాప్లెన్స్,కార్యనిర్వాహకులు మరియు తదితరులందరిని నీ కృపాహస్తములకు అందించుచున్నాము. దేవా వారిని నీ కరుణతో నింపి, నీ స్వస్థతా తాకిడిని, అవసరతలో యున్న వారికి అందించు రాయబారులుగా ఉండునట్లు చేయుమని ప్రార్థించుచున్నాము. నీవు వారికి జ్ఞానవివేచనను, ధైర్యమును, సమగ్రతను దయచేయుము. మేము నీ కొరకు సేవ చేయుటయందు నీ ప్రేమ, కృపలతో తాకబడునట్లు దయచేయుమని బహువినయంగా వేడుకొనుచున్నాము.

**అందరు: ప్రభువా నీ కృపలో మా ప్రార్థన ఆలకించుము.**

*( నాయకుడు మరికొన్ని ప్రార్థన విన్నపములను జోడించి కాపరిత్వ ప్రార్థనతో ముగింపవచ్చును)*

*కానుకల సేకరణ కొరకైన పాట.*

*(యూఖరిస్టు ఆరాధన జరుపునట్లయితే ప్రభుభోజన సంస్కారపు ఆరాధనను, దైవారాధన పుస్తకము నుండి చేసి, చివరి ప్రార్థన మరియు ఆశీర్వాదముతో ముగింపవచ్చును)*

**స్వస్థతాపరిచర్య ఆదివారపు ఆరాధనలో సేకరించిన కానుకలను ఈ క్రింది చిరునామాకు పంపగలరు. CMAI ఆఫీసు, ఫ్లాట్ నెం. 2, ఎ-3 లోకల్ షాపింగ్ సెంటరు, జానక్‌పురి, న్యూఢిల్లీ. డిమాండు డ్రాఫ్ట్ ద్వారా/ చెక్కు ద్వారా.In favour of ' CMAI, New Delhi '.**

**మీరు ఒక వేళ ఆసుపత్రులకే నేరుగా రొక్కము లేదా ఇతర రూపేనా చెల్లించదలచినట్లయితే ఈ మా క్రింది ఈ మెయిల్‌కు ముందుగా తెలుపగలరు.**

**email id's cmai@cmai.org and imtimenla@cmai.org for office record**